తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

శుక్రవారం
29 మార్చి 2024

పేజీలు : 08

Follow :

# విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

- ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలి..
- ఎన్నికల్లో అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలి..
- ప్రజా సమస్యలు ఉంటే స్పందించి, పరిష్కరించాలి..
- మల్టీ జోన్ - 1 ఐజీ ఏవి రంగనాథ్..
- లోక్ సభ ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి పోలీసులతో సమీక్ష..




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మల్టీ జోన్ -1 ఐజి ఏవి రంగనాథ్ హెచ్చరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి పోలీసు అధికారులతో గురువారం లోక్ సభ ఎన్నికలు, నేరాల పరిస్థితిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా భౌగోళిక పరిస్థితి, అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు నియోజకవర్గ పరిధి, పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, జిల్లాలో ఉన్న ఓటర్లు, ఎన్నికల సందర్భంగా సెక్యూరిటీ ప్లాన్ తదితర అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఐజికి ఎస్పీ కిరణ్ ఖరే వివరించారు. అనంతరం ఐజి ఏవి రంగనాథ్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజలకు పోలీసు అధికారులు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని, బాధితులకు న్యాయం జరిగినప్పుడే, ప్రజలు సంతోషంగా ఉంటారని అన్నారు. పోలీసులు సహాయ, సహకారాలు అందించినపుడే ప్రజల మన్ననలను పొందుతారని తెలియజేశారు. ఫ్రీ అండ్ ఫెయిర్ గా ఎన్నికలు నిర్వహించడానికి అధికారులందరూ సమిష్టిగా, సమర్థవంతంగా పనిచేయాలని పేర్కొన్నారు. శాంతి భద్రతల విషయంలో నిక్కచ్చిగా విధులు నిర్వహించాలని, ఎవరైనా చట్ట వ్యతిరేఖ చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను ముందుగా సందర్శించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా చూసుకోవాలని, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుగడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని చెప్పారు. విధినిర్వహణలో అలసత్వం వహించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. పెండింగ్ లో ఉన్న నాన్ బేయిలబుల్ వారెంట్స్ వెంటనే ఎగ్జిక్యూట్ చేయాలని, ల్యాండ్ కేసులు, సివిల్ కేసులలో ఎస్ఓపి ప్రకారం పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ఓల్డ్ పెండింగ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ త్వరగా పూర్తిచేసి డిస్పోజల్ చేయాలని ఐజీ కోరారు. అదేవిధంగా లాంగ్, పెండింగ్ కేసులపై రివ్యూ నిర్వహించి, సంబంధిత అధికారులకు ఐజీ తగు సూచనలు చేసి, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పీ నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సీఐలు, నరేష్ కుమార్, మల్లేష్, రాజేశ్వరావు, నాగార్జున రావు, వసంత్ కుమార్, రామకృష్ణ, రవీందర్, రిజర్వు ఇన్స్పెక్టర్ లు నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్‌కు షాక్

- మాజీ మంత్రి ఎర్రబెల్లి ప్రధాన అనుచరుడు వెంకటనారాయణ గౌడ్ రాజీనామా



**తొర్రూరు, మార్చి 28 ( జనం సాక్షి) :** బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అనుచరుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కమిషన్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను పార్టీ అధినేత కేసీఆర్ కు పంపారు. త్వరలో ఏ పార్టీలో చేరనున్నది ఆయన వెల్లడించనున్నట్లు తెలిపారు.

1985 నుంచి రాజకీయాల్లో ఉన్న వెంకటనారాయణ గౌడ్ తెలుగుదేశం పార్టీ లో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి మాజీ మంత్రి నెమరుగొమ్ముల యతి రాజారావు నాయకత్వంలో ఏడు మార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడంలో తన వంతు పాత్ర పోషించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా, ప్రచార కార్యదర్శిగా, తొర్రూరు మండల అధ్యక్షునిగా వ్యవహరించారు. తధానంతర పరిణామాల నేపథ్యంలో ఎర్రబెల్లి దయాకర్ రావు తోపాటు బీఆర్ఎస్ లో చేరిన ఆయన బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ గా, పార్టీ రాష్ట్రస్థాయి పదవుల్లో కొనసాగారు. 1995 నుంచి 2002 వరకు తొర్రూరు మండలంలోని గుర్తురు గ్రామ ఎంపీటీసీగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ కమిషన్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు.

## భద్రకాళి అమ్మవారి హుండీ ఆదాయం రూ.39.33 లక్షలు



**వరంగల్ ఈస్ట్, మార్చి 28 (జనం సాక్షి) :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో హుండీలు విప్పి లెక్కింపు జరిపారు. రూ.39,33,240 ఆదాయం సమకూరినది. ఇట్టి ఆదాయం దేవాలయ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జమచేశారు. విదేశీ కరెన్సీ 387 అమెరికా డాలర్లు, 30 బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ పౌండ్స్, 31 మలేషియా రిగ్గిట్స్ లభించాయి. హుండిలోని వెండి, బంగారం తిరిగి హుండిలో వేశారు. ఈ కార్యక్రమానికి అనిల్ కుమార్, దేవాదాయ శాఖ కార్యాలయ పరిశీలకులు పర్యవేక్షించారు. మిగతా 2లో..

## 'అంతా నా ఇష్టం'గా ప్రధానోపాధ్యాయుడి తీరు

- మద్యం మత్తులో వచ్చి పాఠశాలలనే నిద్ర....



**మంగపేట మార్చి 28(జనంసాక్షి) :** పాఠశాలలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే గురువే మద్యం మత్తులో వచ్చి పడుకుంటే పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పేది ఎవరు?...మండలం కేంద్రంలోని గంపోనీగూడెం ఎంపీపీ ఎస్ పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న సురటి నాగేశ్వరరావు అనే ప్రధానోపాధ్యాయుడు మద్యం మత్తులో పాఠశాలకు వచ్చి పాఠాలు చెప్పలేని స్థితిలో లేకపోవడంతో ఏం చేయాలో తోచక తాను విద్యా బోధనలు చెప్పేటువంటి తరగతి గదిలో ఉన్న టేబుల్ నే తనకు బెడ్ గా మార్చుకొని పడుకున్నాడు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ప్రధానోపాధ్యాయులు ఇలా మద్యం తాగి స్కూలుకు రావడం చాలా బాధాకరమని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. ఇటువంటి ఉపాధ్యాయులు ఉన్నంత వరకు పిల్లలందరూ గవర్నమెంట్ స్కూల్ లోని వీడి ప్రైవేట్ స్కూల్ కి వెళ్లడం మొదలు పెడుతున్నారు అని ఆ క్రమంలోనే విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక మధ్యలోనే వారి యొక్క చదువులు ఆపేయాల్సిన పరిస్థితి వస్తుంది అని ఆ వేదన వ్యక్తపరిచారు. గతంలో కూడా ఇదే విధంగా వ్యవహరించిన కూడా ప్రధానోపాధ్యాయుడు పై విద్యాశాఖపరంగా ఎటువంటి చర్యలు లేకపోవడంలో ఆంతర్యమేంటో అంత చిక్కడం లేదు..ఈ విషయంపై మండల విద్యాధికారిగా వీధులు నిర్వహిస్తున్న లకావత్ రాజేష్ కుమార్ కు ఫోన్ వివరణ అడగగా తాను మంగపేటలో ఇప్పుడు ఇన్చార్జిగా మాత్రమే నని అక్కడి విషయాలు నాకేం తెలియదు అన్నారు..మీరు సాక్షాధారాలు అన్ని ఇస్తే మేము జిల్లా విద్యాధికారికి పంపి అతనిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఇది జరిగి మూడు రోజులు కావోస్తున్నా ఇంతవరకు కూడా వివరాలు తెలపకపోగా అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇట్టి విషయంపై పై అధికారులు స్పందించి వెంటనే సూరడి నాగేశ్వరరావు ను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

## తాగునీటి సరఫరా లో ఇబ్బంది లేకుండా చూడాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
- అధికారులతో సమీక్ష సమావేశం



**వరంగల్ బ్యూరో, మార్చి 28 (జనం సాక్షి) :** వేసవి కాలం ముగిసేంత వరకూ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో ఎక్కడకూడా ఏ చిన్న సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పై గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ మిగతా 2లో..

# బెల్లంపల్లి రైతులను వరించిన సత్కారం

- కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కోట శివకృష్ణ



బెల్లంపల్లి, మార్చి 28, (జనంసాక్షి) :ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి శాస్త్రవేత్తల బృందం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, జగిత్యాలలో నిర్వహిస్తున్న 2 రోజుల ఉత్తర తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన మరియు విస్తరణ సలహా సంఘ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కోట శివకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలో పండిస్తున్న పంటల సాగు ప్రణాళిక, వచ్చే సీజన్ లో పాటించవలసిన సాగు విధానాల పైన శాస్త్రవేత్తలు, రైతులు చర్చించి వచ్చే వానాకాలం, యాసంగి పంటలలో సమగ్ర సాగు విధానాలకు రూపకల్పన చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల మరియు ఆసిఫాబాద్ జిల్లాల్లో వ్యవసాయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మంచిర్యాల జిల్లా కాసిపేటకు చెందిన పెంటయ్యకు అవార్డు వరించింది. వరి పంటలో సేంద్రీయ పద్దతిలో సాగు చేస్తూ పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువులు, జీవ శిలీంద్రాలను ఉపయోగిస్తూ, భూసారాన్ని కాపాడుకుంటూ, రసాయనిక క్రిమిసంహారకాలను వాడకుండా పర్యావరణానికి హాని కలగకూడదనే ఉద్దేశ్యంతో నూతన వ్యవసాయ సాంకేతికతపైన దృష్టి సారిస్తూ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సలహాలతో అధిక దిగుబడులు సాధిస్తూ, ప్రతీ సంవత్సరం వరి, పెసర, మినుము పంటలలో చిరుసంచులు సాగుచేస్తూ, వ్యవసాయ విశ్వవిద్యాలయ నూతన రకాలకు ప్రాచుర్యం కల్పిస్తూ, వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరింపచేస్తూ, పెట్టుబడిని నియంత్రిం చుకుంటూ, అధిక ఆదాయాన్ని సాధిస్తూ, తోటి రైతులకు సేంద్రీయ పద్దతిలో వ్యవసాయ సలహాలను అందిస్తూ, ఆర్థిక స్థితిగతులలో పురోగాభివృద్ధి సాధించేలా తోడ్పాటునందిస్తూ జిల్లా రైతాంగానికి ఆదర్శంగా నిలిచినందుకు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన వడాయి శంకర్ అనే యువరైతుకు అవార్డు వరించింది. జిల్లా రైతాంగానికి ఆదర్శంగా నిలిచినందుకుగాను సత్కారాన్ని యూనివర్సిటీ అధికారులు డా. వెంకటరమణ, రిజిస్ట్రార్, పిజెటియస్ఏయూ, డా. రఘురామి రెడ్డి, పరిశోధన సంచాలకులు, పిజెటియస్ఏయూ, డా. సుధారాణి, విస్తరణ సంచాలకులు, పిజెటియస్ఏయూ, డా. శ్రీనివాస్, సహ పరిశోధన సంచాలకులు, ఆర్ఏఆర్ఎస్ జగిత్యాల చేతులమీదుగా అవార్డులు పొందారు.

## డిగ్రీ కామర్స్ విద్యార్థుల క్షేత్ర పర్యటన




బెల్లంపల్లి, మార్చి 28, (జనంసాక్షి) : బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన కామర్స్ విద్యార్థులు గురువారం క్షేత్ర పర్యటనకు వెళ్లినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు మేడ తిరుపతి, డాక్టర్ కాంపల్లి శంకర్, అధ్యాపకులు పి రవి, ఓ కిషన్ ల ఆధ్వర్యంలో ఈ క్షేత్ర పర్యటన కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. పర్యటనలో భాగంగా బెల్లంపల్లి పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ను సందర్శించారు. అక్కడ పలు విషయాలపై అవగాహన చేసుకున్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా డిగ్రీ కామర్స్ విద్యార్థులు పోస్ట్ ఆఫీస్ లో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, గ్రామీణ తపాలా బీమా అను పథకాల గురించి అవగాహన చేసుకున్నారు. అక్కడి సిబ్బందిని దీనికి సంబంధించిన వివరాలు, సందేహాలు అడిగి నివృత్తి చేసుకున్నారు. కేవలం 20 రూపాయలు చెల్లించి రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా పొందవచ్చని ఈ సందర్భంగా అక్కడి పోస్టుమాస్టర్ ఎస్ వెంకన్న, పోస్టల్ ఇన్సూరెన్స్ అడ్వైజర్, సీనియర్ పోస్టల్ అసిస్టెంట్ సంతోష్ విద్యార్థులకు తెలియజేశారు. ఈ క్షేత్ర పర్యటన కామర్స్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవుతూ ఇలాంటి వినూత్న, విభిన్న పాఠ్యాంశ, పాఠ్యాంశేతర కార్యక్రమాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు మేడ తిరుపతి, డాక్టర్ కాంపల్లి శంకర్, అధ్యాపకులు పి రవి, ఓ కిషన్, కామర్స్ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నేహమంటే ఇదేరా

- బ్యాచ్ మిత్రునికి భరోసా
- 21 వెయ్యిల ఆర్థిక సహాయం



కొత్తగూడ, మార్చి 28 (జనం సాక్షి) : గతంలో కలిసి చదువుకున్న మిత్రునికి ఆర్థిక సహాయ అందించిన తోటి బ్యాచ్ మెంట్స్... 1997-1998 సంవత్సరం లో 10 వ తరగతి బ్యాచ్ కు చెందిన భూపతి రమేష్ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం మోకాళ్ళ పల్లి గ్రామం గత సంవత్సరం గాలి వానకు తనకు ఉండబడిన ఇల్లు పూర్తిగా కూలిపోవడం జరిగింది. స్నేహితుడు కష్టాల్లో ఉన్న విషయం తెలుసుకున్న తోటి మిత్రులు పుల్సం నారాయణ (ఎంచగూడ మాజీ సర్పంచ్),ఆలూరి రాజు సాదిరెడ్డిపల్లి (ఆదివాసి నాయకుడు),ఆలూరి సాంబయ్య సాదిరెడ్డిపల్లి కలిసి ఆర్థిక సహాయంగా 21 వెయ్యిల రూపాయలు రమేష్ కు అందించడం జరిగింది.సుమారుగా 27 సంవత్సరాల క్రితం చదువుకున్న స్నేహితుని కష్టాలు తెలుసుకొని ఆర్థిక సహాయం చేయడం పట్ల గ్రామస్తులు అభినందించడం జరిగింది.

## రెండో బ్యాచ్ కంటి ఆపరేషన్ విజయవంతం

చెన్నూర్, మార్చి, 28 (జనం సాక్షి) : రేకుర్తి కంటి వైద్యశాల, గరిమెళ్ళ లయన్స్ క్లబ్ మంచిర్యాల సంయుక్తంగా కలిసి నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో రెండో విడతలో 35 మంది లో 30 మంది విజయవంతంగా ఆపరేషన్ చేయించుకుని తిరిగి రావడం జరిగిందని లైన్స్ క్లబ్ మంచిర్యాల మోదింపుర వెంకటేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నూరు పట్టణంలో సాయిరాం ఫంక్షన్ హాల్ నందు ఈనెల 18న కరిమిల్ల లైన్స్ క్లబ్ మంచిర్యాల మరియు రేకుర్తి వైద్యశాల కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. అందులో భాగంగా రెండవసారి 26 -3-24న 35 మందిని రేకుర్తికి పంపించడం జరిగిందని వారిలో 30 మంది విజయవంతంగా ఆపరేషన్ చేయించుకొని28-3-24న రావడం జరిగిందని వారిని ఆప్యాయతగా పలకరించి వారి యోగ క్షేమాల గురించి తెలుసుకొని వారికి పండ్లు అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారిని కంటికి సంబంధించిన మందులను యధావిధిగా వాడుతూ పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి రాఘవేందర్ రావు, కోశాధికారి శంకర్ లింగం, జాడి తిరుపతి, గర్రెపల్లి వెంకట నర్సయ్య,కే రవీందర్, మోహన్, మహేష్ ,సిరంగి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించిన కమిషనర్

- గోడౌన్ వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశం



వరంగల్ ఈస్ట్, మార్చి 28 (జనం సాక్షి) : త్వరలో జరగబోవు లోక్ సభ ఎన్నికల నిర్వహణ ను దృష్టిలో ఉంచుకొని ఎనుమాముల లోని స్ట్రాంగ్ రూమ్ లోని ఈవీఎంలను ఏ ఆర్ ఓ/బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భం గా ఏ ఆర్ ఓ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ నేతృత్వం లో వచ్చే నెల మూడవ తేదీన మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేయడం తో పాటు నాలుగవ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో జిల్లా వేర్ హౌజ్ గోడౌన్ నుండిమూడు అసెంబ్లీ నియోజకవర్గ లకు చెందిన వర్ధన్నపేట, నర్సం పేట్ ఈ వి ఎం లతో పాటు 106- వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి రావాల్సిన ఈవీఎంలను భద్రపరచు స్ట్రాంగ్ రూమ్ గోడౌన్ నం.11 స్థితి గతుల తో పాటు ఇట్టి ఏరియా లో సీసీ కెమెరాల ఏర్పాటు ఫైర్ అలారం, ఫైర్ ఎక్స్టింగుషర్ భద్రత , డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇక్బాల్, డిటి సుభాన్, ఆర్ఐ జలపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తాగునీటి సరఫరా లో ఇబ్బంది లేకుండా చూడాలి

అధికారులు, ఎంపిడివోలు, మండల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాకు చెందిన అన్నీ మండలాల్లోని గ్రామాలలో తాగునీటికి సంబంధించి బోర్లు, బావులు, చేతి పంపులు, మిషన్ భగీరథ నీటి సరఫరా,మోటార్లు, పైపులైన్ల మరమ్మతులపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సరఫరా కి సంబంధించి అధికారులు వేసవికాలం ముగిసేంతవరకు ప్రతిరోజు సమస్యల పరిష్కారానికి సమీక్ష నిర్వహించాలన్నారు. తాగునీటి సరఫరా కి సంబంధించి అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు.

## భద్రకాళి అమ్మవారి హుండీ ఆదాయం రూ.39.33 లక్షలు

శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సేవ సమితి 100 సభ్యులు, దేవాలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారని కార్యనిర్వహణాధికారి శ్రీమతి శేషు భారతి తెలిపారు.

## వధువరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క



ఏటూరునాగారం, మార్చి 28(జనంసాక్షి) : మండలం, రామన్నగూడెం గ్రామంలోని పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు-లక్ష్మి దంపతుల కూతురు శశిత (శ్రీజ )- శివశంకర్ వివాహ మహోత్సవానికి, అదే గ్రామానికి చెందిన పెరుమాండ్ల రాణి- లక్ష్మీనారాయణ దంపతుల కుమారుడు నాగరాజు - సరిత వివాహమహోత్సవ వేడుకలకు పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, బ్లాక్ నాయకులు, గ్రామ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయము 5,30,180



**స్టేషన్ ఘన్పూర్ , మార్చి 28 , ( జనం సాక్షి )** :చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్టశ్రీ బుగులు వెంకటేశ్వ ర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల అనంతరం ఆలయము హుండీలను గురువారం రోజున ధర్మాదాయ శాఖ పర్యవేక్షణాధికారి సుమతి పర్యవేక్ష ణలో హుండీలను విప్పి లెక్కించడంజరిగింది.లెక్కించ గా వచ్చిన హుండీల ఆదాయము 5,30, 180 రావడం జరిగిందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీచైర్మన్ మామిడాలయా దవరెడ్డి, సభ్యులు,స్టేషన్ ఘన్పూర్ పద్మశాలి సేవా సమితిసభ్యులు, అర్చకులు బి రవీందర్ శర్మ,సౌమిత్రి రంగాచా ర్యులు, కృష్ణమాచా ర్యులు,శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయసిబ్బంది రమేష్, వీరన్న, మహేష్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతి వున్న తుపాకులను పోలీస్ స్టేషన్ లో అప్పగించండి

### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్ బ్యూరో, మార్చి28 (జనం సాక్షి)** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రభుత్వ అనుమతులు వున్న తుపాకులను స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశించారు. పార్లమెంట్ ఎన్నికల తేదీలను ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో ఎన్నికల వేళ శాంతి భద్రతలకు ఎలాం టి విఘాతం కలగకుండా పోలీసులు తీసుకునే ముందస్తు చర్యల్లో భాగంగా ఆయుధాల చట్టాన్ని అనుసరించి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రభుత్వ అనుమతులు వున్న తుపాకులను కలిగి వున్న వ్యక్తులు, ప్రవైట్ సంస్థలు తమ వద్ద వున్న తుపాకులను స్థానిక పోలీస్ స్టేషన్ అప్పగించాల్సి వుంటుందని. ఈ ఉత్తర్వులు ఉల్లాంఘిస్తే వారిపై చట్టపరమైన తీసుకోబడుతాయని.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 201 అనుమతి వున్న తుపాకులు వున్నాయని, ఇందులో హనుమకొండజిల్లా లో 131, వరంగల్ జిల్లాలో 52, జనగామ జిల్లా లో 18 అనుమతులు వున్న తుపాకులు ఉన్నాయని. పోలీస్ స్టేషన్లో అందజేసిన ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి అందజేయబడుతుంది. అలాగే జాతీయ బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది, గార్డు డ్యూటీలో ఉన్నవారికి మినహాయింపు ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు

## కాంగ్రెస్ కండువా కప్పుకున్న జనగామ మునిసిపల్ ఫ్లోర్ లీడర్



**బచ్చన్నపేట మార్చి 28 ( జనం సాక్షి)**జనగామ జిల్లా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మల్లవరం అరవింద్ రెడ్డి . బచ్చన్నపేట మండలం కేశి రెడ్డి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ దివ్య అరవింద్ రెడ్డిలు గురువారం కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రతాపరెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న టువంటి సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిపి లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి. బచ్చన్నపేట మండల ఇంచార్జ్ నూకల బాలరెడ్డి. జంగిటి విద్యా నాథ్. మాస పేట రవీందర్ రెడ్డి.మేకల రాజు. దిడ్డిగా రమేష్ ఉన్నారు

## నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



**ఖానాపూర్ మార్చి 28 (జనంసాక్షి)** ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిపురపు నాగరాజు లక్ష్మి దంపతులు నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ హాజరయ్యారు. గురువారం హాజరైన ఆయన ప్రత్యేక పూజల ప్రసాదాన్ని స్వీకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్య క్షుడు దొనికేని దయానంద్, మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, నాయకులు జన్నారపు శంకర్, కట్ట శ్రీనివాస్, మైస శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## ఎన్నికల సంఘం నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి

### శాంతి పూర్వక వాతావరణం లో ఎన్నికలు జరగాలి
### సోషల్ మీడియాలో అభ్యంతర పోస్టులు పెట్టరాదు
### బెల్లంపల్లి ఎసిపి రవికుమార్

**రామకృష్ణాపూర్, మార్చ్ 28, (జనంసాక్షి) :** రామగుండం కమిషనర్ ఎం.శ్రీనివాసులు (ఐజి) ఐపీఎస్ , మంచిర్యాల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అశోక్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, బెల్లంపల్లి ఎసిపి రవి కు మార్ ఆధ్వర్యంలో రానున్న లోక్ సభ ఎన్నికల దృష్ట్యా మందమర్రి, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని రాజ కీయా పార్టీల వారితో సమన్వ య సమావేశం గురు వారం నిర్వహించారు. ఈ సం దర్భ ంగా ఆ యన మాట్లాడుతూ రా నున్న లోక్ సభ ఎన్నికల్లో అన్ని రాజ కీయ పార్టీల వారు పోలీస్ వారి కి సహకరించాలని కోరారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటించి శాంతి పూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని తెలిపారు. అన వసరంగా సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టి రాజ కీయ పార్టీల మధ్య గొడవలు పెట్టే వారి పైన కఠిన చర్యలు తీసుకో బడతాయని హెచ్చరించారు. అనంతరం మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్



శశిధర్ రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో. మందమర్రి, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కొన్ని సంఘటనలు ఉదా హరిస్తూ, మళ్లీ అటువంటి సంఘటనలు పున రావృతం కాకుండా సహకరించాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల ప్రచారంలో అనువ ంతి తీసుకోనుట, సువిధ, సి విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ప్రాముఖ్యతను వివరించారు.ఆ క్రమంలో మందమర్రి ఎమ్మార్వో మాట్లాడుతూ. ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి మున్సిపల్ కమిషనర్, మందమర్రి, రామకృష్ణాపూర్ ఎస్సైలు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ నేతలు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం



### డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**జనగామ బ్యూరో, మార్చి 28(జనంసాక్షి ):** గత పాలకులైన బారాస ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాల మీద ప్రజాస్వామిక హక్కుల కోసం అనేక సందర్భాలలో పోరాటం తెలిపిన ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శ్రమించిన నాయకుడు చామాల కిరణ్ కుమార్ రెడ్డికి ఈరోజు అధిష్టానం గుర్తించి భువనగిరి టికెట్ ఇవ్వడం జరిగిందని, వారి విజయం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కంకణ బద్ధులై పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేయాలని అన్నారు.10 సంవత్సరాల అహంకారపూరితమైన ప్రభుత్వాన్ని కూలదోచిన కానీ వారికి ఇంకా సిగ్గు లేకుండా ఇంకా ప్రగల్భాలు పలికి ప్రజలను మోసపూరితమైనటువంటి మాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తా ఉన్నారు. ప్రజలందరూ వారి మోసాన్ని గ్రహించి అసెంబ్లీ ఎన్నికల్లో సరైనటువంటి గుణపాఠం చెప్పారు. అయినా ఎందుకు ఓడాము ఎందుకు ప్రజలు మమ్మల్ని దూరం పెట్టారో తెలుసుకోకుండా మళ్లీ పనికిరాని అవాక్కులు సేవకులు పేలుస్తూ ప్రజలను పక్కతోవ పట్టించే ప్రయత్నం చేస్తా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుంది. అనతి కాలంలోనే 6 గ్యారంటీలను విజయవంతంగా పూర్తి చేసి తెలంగాణ ప్రజల హృదయాలలో మర్చిపోలేని చిరస్మరణమైనటువంటి స్థానం సంపాదించుకున్న రేవంత్ రెడ్డి వారి పనితీరు వారు అనునిత్యం ప్రజల కోసం ప్రజల శ్రేయస్సు కోసం ప్రజల క్షేమం కోసం పని చేస్తా అన్నారు. అలాంటి మంచి నాయకుడి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో 14 పార్లమెంట్ స్థానాలు గెలుస్తామని కార్యకర్తలు భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు అన్నారు. అలాగే ఈరోజు జనగామ మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు , ఎంపీటీసీలు, జిల్లా నాయకులు దాదాపుగా 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా స్వాగతం పలికారు. బీ ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు పెద్ద రాంచర్ల గ్రామం నుండి మాజీ సర్పంచ్ వల్లాల మల్లేశం , ఎల్లంల గ్రామం నుండి జనగామ వీరేందర్ రెడ్డి, జనగామ కౌన్సిలర్ అరవిండ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి రహీం వార్డ్ మెంబర్ లు పల్లె వెంకటేష్ ,పల్లె సురేష్ , బుర్ర రాజశేఖర్ ,గ్రామ ఉపాధ్యక్షులు కలకుంట్ల శ్యామ్ యూత్ అధ్యక్షులు అర్జున్ , జనగామ మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు బండ లక్ష్మి వెంకటేష్, కొంతం వెంకటేష్, బిర్రు మధు, అందే సత్యనారాయణ, సబ్బాని పరమేష్ చేరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, చెంచారపు బుచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శివరాజ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కల్యాణి,మండల ఇంఛార్జి లింగాల నర్సీరెడ్డి,సేవాదల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుంకరి శ్రీనివాస్ రెడ్డి , పిఏసిఎస్ చైర్మన్ నిమ్మత్ మహేందర్ రెడ్డి , జక్కుల వేణు యాదవ్ ,, బొట్ల నర్సింగరావు, జాఫర్ షరీఫ్, బడికే కిష్టస్వామి,చిర్రా హన్మంతరెడ్డి,బక్క శీను, గోలుసుల దుర్గేశ్, మారబోయిన ప్రకాష్ రహీం పెద్దరాంచర్ల గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు మెంబర్ సురేష్, వెంకిర్యాల గ్రామ శాఖ అధ్యక్షులు ప్రసాద్, ఏదునూరి రవి, బిర్రు సత్యనారాయణ, ఈర్ల లక్ష్మణ్,బక్క ప్రవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకో భవిష్యత్తును మార్చుకో

### (ఏ ఆర్ ఓ) డి చంద్రకళ

**చెన్నూర్, మార్చి, 28 (జనం సాక్షి)** పట్టణంలో 5కె రన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఆర్వో చంద్రకళ ప్రారంభించడం జరిగింది. సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేను కచ్చితంగా ఓటు వేస్తాను. ఓటుతో నా భవిష్యత్తును మార్చుకుంటాను అనే నేను ఆధారాలతో చెన్నూర్ బస్టాండ్ నుండి రావి చెట్టు వరకు 5కె పరుగును నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజాస్వామ్య పద్ధతిన ప్రజలందరూ తమ ఓటు హక్కు స్వచ్ఛందంగా స్వేచ్ఛాయుతంగా ఉపయోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, వాకర్ సొసైటీ సభ్యులు,




యువకులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను ముమ్మరం చేయాలి

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** 45 వేల ఎకరాల అదనపు ఆయకట్టు స్థిరీకరణకు చేపట్టిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ హాలులో గురువారం చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మందిరం, ఎర్ర చెరువులను గోదావరి జలాలతో నింపి అక్కడి నుండి 12 చెరువులకు జలాలను అందించి, సాగు నీరు అందించే ప్రక్రియపై రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, మెగా కంపెనీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ మహాదేవపూర్ మండలం బీర సాగర్ వద్ద గోదావరి నుండి చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు నీటిని తరలించేందుకు కాలువ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ఒకటి నుండి మందిరం చెరువు, ఎర్ర చెరువుల నుండి కొత్త చెరువు, గారేపల్లి చెరువు, ఎల్లపూర్, పోలారం, కొత్తపల్లి తండా, కొత్తపల్లి చెరువు, రుద్రారం చెరువు, ధన్వాడ చెరువు, ఆదివారం పేట చెరువు, గుమ్మలపల్లి చెరువు, వీరాపూర్ చెరువు, గూడూర్ చెరువులకు నీరు అందించడం ద్వారా 45 వేల ఏకరాలు అదనంగా సాగులోకి వస్తుందని తెలిపారు. మహాదేవపూర్ వద్ద మందిరం చెరువుకు పైపు లైను వేసేందుకు అడ్డంకిగా ఉన్న 19 గుంటల స్థల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బీరసాగర్ వద్ద గోదావరి నుండి పంప్ హౌస్ కు నీళ్ల మళ్ళించడానికి చేపట్ట నున్న పనులు రెండు నెలల్లో పూర్తి చేయాలని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేసేందుకు ఆర్థికపరమైన ప్రణాళికలు చాలా ముఖ్యమని అన్నారు. పనుల్లో ఎలాంటి ఆటంకాలు, అడ్డంకులు రాకుండా చర్యలు చేపట్టాలని, మెగా అధికారులు వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని ఆదేశించారు. గారేపల్లి వద్ద చేపట్టిన విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులను మే నెలాఖరులోగా పూర్తి చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. పనులు పూర్తి చేసేందుకు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఎలాంటి జాప్యం జరుగకుండా సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాలు ప్రారంభమైతే పనులు పూర్తి చేయడానికి ఆటంకం కలుగుతుందని అందువల్ల మే 20వ తేదీ వరకు నిర్దేశించిన లక్ష్యం మేర పనులు పూర్తి చేయాలన్నారు. జరుగుతున్న పనులపై ప్రతి రోజు నివేదికలు అందచేయాలని తెలిపారు. మందిరం, ఎర్ర చెరువులు బలోపేతం చేసేందుకు అవసరమైన నిధులు అలాగే భూ సేకరణ ప్రక్రియకు ప్రతి పాదనలు అందచేయాలని అన్నారు. పంట కాలువలు నిర్మాణానికి అవసరమైన భూమి కొరకు భూ సేకరణ ప్రక్రియ చేపట్టేందుకు ప్రతి పాదనలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అలాగే గత సంవత్సరం వర్షాలకు దెబ్బతిన్న గూడూరు, వీరాపురం, రుద్రారం చెరువు మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈ లు యాదగిరి, తిరుపతి, విద్యుత్ శాఖ నుండి మల్హార్, ఆర్డీఓ మంగిలాల్ పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ నాగులమ్మ 'సుంకు పండగ'

## గండోర్రేగుట్ట వద్ద వనదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజారులు

## ప్రత్యేక ఆకర్షణయంగా అలరించిన ఆదివాసీ థింసా నృత్యాలు

**మంగపేట మార్చి 28(జనంసాక్షి)** శ్రీ నాగులమ్మ మినీ జాతర (సుంకు పండుగ) నిర్వహణలో భాగంగా



ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ ఆధ్వర్యంలో నిర్వహించగా,పూజారులు ,వడ్డెలు బాడిశ నాగరమేష్,మడకం లక్ష్మయ్య ,సోడి సత్యం ,మూయబోయిన శివ,కుర్సం పుల్లయ్య,ఈసం సమ్మక్క,కోర్స శ్రీకాంత్, చౌలం భవానీ,కట్టం సమ్మక్క,తుర్స చిన్నాబ్బాయి,సోడి శ్రీను,ఇర్ప రామకృష్ణ,కొమరం ధనలక్ష్మి,కొమరం పాపరావు,ఆదివాసీ కుల పెద్దలు కుర్సం విష్ణు మూర్తి,మడకం రాజేశ్వర్ రావు,కోర్స ముసలయ్య,కారం సాంబయ్య,మడకం రమేష్,కుర్సం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మూడవరోజుమండలంలోని వాగొడు ్డగూడెం గ్రామంలోనీ లక్ష్మీ నరసాపురంలో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి సుంకు పండగను గురువారం రోజున ఘనం గానిర్వహించారు .కార్యక్ర ్మంలో భాగంగా గురువారం ఉదయం శ్రీ నాగులమ్మ మణి రూపంలో కొలువున్న గండోర్రే గుట్ట ప్రాంతానికి చేరుకున్న పూజారులు అమ్మవారికి సంబంధించిన పడ(గుహ) వద్ద పసుపు కుంకుమలతో అలంకరించి ఆదివాసి సంప్రదాయ ప్రకారం పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పాలయిగూడెం వద్ద ఉన్న గోదావరి నదికి డోలు వాయిద్యాల నడుమ శ్రీ నాగులమ్మ అమ్మవారికి సంబంధించిన ఏల్పుల జెండాలను తీసుకు వెళ్లి గోదావరి నది ప్రవహించే అంచున ఏడు జలకం బావులను (చెలిమె)లను ఏర్పరిచి పసుపు కుంకుమ, వివిధ పుష్పాలతో ,పత్రాలతో పూజారులు పూజలు ప్రత్యేక పూజలుని ర్వహించారు. పూజారులు పవిత్ర జలాలతో స్నానాలు నిర్విహించి రాత్రిపూట అమ్మవారికి సంబంధించిన ఏల్పుల యొక్క డాలు గుడ్డ కు వరి ధాన్యంతో సుంకు కార్యక్రమాన్ని రాత్రి 11.45 నిమిషాలకు "సుంకు " నిర్వహించి డాలు గుడ్డ చరిత్ర ను ఆదివాసీ పూజారి నాగుల శ్రీరాములు వివరిస్తారు.సుంకు పండగ లో సాంప్రదాయక ఆదివాసీ థింసా నృత్యాలు అలరించాయి.పూజా కార్యక్రమాలను ఆలయ



# చలివేంద్ర కేంద్రం ఏర్పాటు




**మంగపేట మార్చి28(జనంసాక్షి)** మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో రైతు భవనంలో వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్ వారు గురువారం చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅ తిథిగా హాజరైన జాతీయ మిర్చి బోర్డు డైరెక్టర్ నాసిరెడ్డి సాంబ శివ రెడ్డి.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ..వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్ సేవలు వెలకట్టలేవని అన్నారు. అలాగే వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని వేసవి తాపం నుండి దాహం తీరేలా చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేసిన వినయ్ కుమార్ రెడ్డి ట్రస్టు చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ నాసిరెడ్డి భార్గవ్ రెడ్డి, నాగిరెడ్డి అచ్చమ్మ,కృష్ణారెడ్డి,పాడి దామోదర్ రెడ్డి, దాట్ల శ్రీనివాసరాజు, కాట్రగడ్డ రవీంద్రనాథ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల రాజయ్యను సన్మానించిన జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి



**స్టేషన్ ఘన్ పూర్ , మార్చి 28 , ( జనం సాక్షి ) :** స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యుడు సిరిసిల్ల రాజయ్యను హనుమకొండ లోని ఆయన నివాసంలో జనగామ జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, జెడ్పిటిసి మారపాక రవి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను శాలువాతో,పూల బొకేతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి మాట్లాడుతూ గత కొన్ని సంవ త్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ,పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా పార్టీలోనే ఉండి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న సిరిసిల్ల రాజయ్యను స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించిన రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,కాంగ్రెస్ పార్టీ అధిష్టా నానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, నాయకు లు ఆకుల కుమార్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నల్లబెల్లి మార్చ్ 28 (జనం సాక్షి):** మండలంలోని ఆసరవెల్లి గ్రామానికి చెందిన యువ రైతు నవీన్ (27) ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. అప్పుల బాధతో ఆసరవెల్లి గ్రామానికి చెందిన యువరైతు ఆత్మహత్య చేసుకోవడంతో అతని కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గురువారం పరామర్శించి ఓదార్చారు. సందర్భంగా వారు మాట్లాడుతూ యువ రైతు ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని మండిపడ్డారు. నీళ్లు సరిగా అందక కరెంటు సరిగా రాక పంటలు పండకపోవడంతో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. నవీన్ మృతికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించి అతని కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా ను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కెసిఆర్ పాలనలో రైతులకు ఏనాడు ఇలాంటి దుస్థితి రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రావడమే రైతుల దురదృష్టకరమని తెలిపారు. గత ప్రభుత్వంలో వడగళ్ల వానకు పంటలు నష్టపోతే స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చి పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి ఎగరాకు పదివేల రూపాయల నష్టపరిహారాన్ని అందించాలని గుర్తు చేశారు. పంటలు నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి వారికి పంట నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టు పెల్లి మురళీధర్ రావు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊ డుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ పాలెపు రాజేశ్వరరావు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్ కార్యక్రమం విజయవంతం చేయండి



**రామకృష్ణాపూర్, మార్చి 28, (జనంసాక్షి)** :క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో శనివారం రోజున రన్ ఫర్ జీసస్ కార్య క్రమాన్ని నిర్వ హించడం జరుగుతుం దని. కార్యక్రమ కన్వీనర్ డోల కల డేవిడ్ గురువారం తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్ట ణంలోని ప్రతి క్రైస్తవ భక్తులు పిల్లలు, పెద్దలు, యువకులు, వృద్దులు క్రీస్తు పునరుత్తానమును ప్రకటించాలని 'యేసు లేచి యు న్నాడు–అవును–నిశ్చయముగాలేచియున్నాడు'అనే నినాద ముతో రాజీవ్ చౌక్ నుండి బయలు దేరి పట్టణ పుర వీధుల గుండా ర్యాలీగా సియస్ఐ దేవాలయము వద్ద ముగుస్తు ందన్నారు. ఈ కార్యక్రమములో చర్చి పాస్టర్ రెవ యమ్. జాషువా స్టువార్డ్, కె. దేవానందం, కోశాధికారి, యమ్. శరత్ బాబు, వుమెన్ ప్రెసిడెంట్ కళావతి జాషువా, వుమెన్ కార్యదర్శి ప్రేమలత రవి, పుష్ప రాజు, సువార్త, రాణి, పుష్పరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహభరితంగా 5కే రన్




**బెల్లంపల్లి, మార్చి 28, (జనంసాక్షి)** :బెల్లంపల్లి పట్టణంలో గురువారం ఓటరు చైతన్యం కోసం ఏర్పాటు చేసిన 5కే రన్ ఉత్సాహభరింతంగా సాగి ంది. బెల్లంపల్లి పట్టణ ంలోని తిలక్ మైదానం నుంచి కాల్ టెక్స్ మీదుగా ఏఎంసీ మైదా నం వరకు జాతీయ జెండా ప్రదర్శిస్తూ అధికారులు, యువత ఉత్సాహంగా 5కే రన్ లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆర్డీఓ హరికృష్ణ మాట్లాడుతూ రాబోయే లోక్ సభ ఎన్నికల్లో యువతతో పాటు అన్ని వర్గాలు ఓటింగ్ లో పాల్గొని ప్రజాస్వామ్య యుతంగా నూతన ప్రభుత్వ ఏర్పాటుకు పాటు పడాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా పట్టణ ఓటర్లు ఓటింగ్ లో పాల్గొనడంలో ఆసక్తి చూపడం లేదని పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువ నమోదు అవుతుందన్నారు. వయో వృద్ధులకోసం పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేశామని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ మల్లా రెడ్డి, పట్టణ సీఐ దేవయ్య, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలోద్దీన్, ఎంఈఓ మహేశ్వర్ రెడ్డి, బెల్లంపల్లి డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, ఎస్సైలు, అంగన్వాడీ కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**సిర్పూర్ టి మార్చ్ 29 (జ నం సాక్షి)**సిర్పూర్ టి మం డల కేంద్ర ంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠ శాలలో ఏ ర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను గురు వారం ఎస్పీ సురేశ్ కుమార్ పరిశీలిం చారు. ఈ సంద ర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లాలోని సమ స్యాత్మక పోలింగ్ కేంద్రాలు సందర్శిస్తూ పోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించామని తెలిపారు.పటిష్టమైన భద్రత ఏర్పాట్లతో పోలింగ్ నిర్వహణ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోకాగజ్నగర్ డిఎస్పి కరుణాకర్, కౌటాల సిఐ సాదిక్ పాషా,సిర్పూర్ టి ఎస్సై దీకొండ రమేష్ అన్నారు,

## బిజెపి మండల కార్యవర్గం ఎన్నిక



**కొత్తగూడ మార్చి 28 జనంసాక్షి:** మహబూ బాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భ ంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలుగా తోటకూరి మధు,బోనాల ప్రవీణ్ చారి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధాంతాన్ని నమ్ముకున్న వ్యక్తులకు పట్టంకట్టడం జరిగిందని భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసే దిశగా పనిచేస్తామని అన్నారు.కేంద్రంలో జేపీ నడ్డా నాయకత్వంలో మూడవసారి భారతీయ జనతా పార్టీని గెలిపించే దిశగా నరేంద్ర మోడీ ని మూడవసారి ప్రధానమంత్రి అయ్యేందుకు తమ వంతుగా కృషి చేస్తామని అన్నారు.తమ ఎన్నికకు సహకరించిన జిల్లా,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వజ్జరవి, జాడి సారయ్య,వాసం సారయ్య, బొడ నవీన్ నాయక్,బిక్షపతి,రుప్లా,పరుశరామ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల పనిచేయాలి



**నెరడిగొండ మార్చి28(జనంసాక్షి)**బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల పనిచేసిఆదిలాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా ఒకసారి అవకాశం ఇచ్చి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని గోడం నగేష్ అన్నారు. గురువారం రోజున నేరడిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి బిజెపి పార్టీ కార్యకర్తల కార్యవర్గ సమావేశంలో గోడం నగేష్ మాట్లాడుతూ కార్యకర్తలు కలిసి కట్టుగా నిస్వార్థంగా పార్టీ నిర్ణయమే శిరోధార్యంగా భావించి భారీ మెజారిటీతో (ఈస్ బార్ చారిసో పార్)అంటేఈసారి 4వందల సీట్ల పైన గెలిపించి మూడోసారి నరేంద్ర మోడీని ప్రధాన మంత్రిగా చేద్దామని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని,గత ప్రభుత్వం అభివృద్ధిని అడ్డుకుందని గుర్తు చేశారు.వచ్చే ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి బాటలు వేద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ శ్రేణులు జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం భరత్ రాజు మండల ప్రధాన కార్యదర్శులు సాబ్లే సంతోష్ సింగ్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం భీంరెడ్డి గాదె శంకర్ రమణ కమల్ సింగ్ ప్రేమ్ సింగ్ రమేష్ సోలంకి ప్రశాంత్ బంటు ప్రవీణ్ జిల్లా ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి చొక్కపల్లి రాములు యువ మోర్చ మండల అధ్యక్షుడు బాక్రె లక్ష్మణ్ దళిత మోర్చ మండల అధ్యక్షుడు ధర్మపురి రాఘవులు ఓబిసి మోర్చ మండల కార్యదర్శి బాక్రె శంకర్ అశోక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేతకాని జాతిని విమర్శించిన కుమారస్వామి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి



**మంగపేట మార్చి28 (జనంసాక్షి)**మండలంలో నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో నేతకానీ కులస్తులు గురువారం తిమ్మంపేట గ్రామంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు దిగొండ కాంతారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ..పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో గుమ్మడి కుమా రస్వామి నేతకాని కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం దారుణమని అలాగే నేతగాని జాతిని అవమానపరిచే విధంగా మాట్లాడిన గుమ్మడి కుమారస్వామి వెంటనే నేతకాని కులస్తులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో నేతగాని కులస్తులందరం కలిసి పెద్ద ఎత్తున నిరసనలను లేవనెత్తుతామని ఒక ప్రకటనలు తెలిపారు. కుమారస్వామి ఇప్పటికైనా తన మాటలను వెనక్కి తీసుకోనీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వర్లు,జిల్లా ఉపాధ్యక్షులు పూసల నరసింహారావు,జిల్లా ప్రచార కార్యదర్శి దుర్గం నరసింహారావు, జిల్లా నాయకులు చెన్నూరు సాంబయ్య,జాడి ప్రసాద్, దిగొండ బాబు,తిమ్మంపేట గ్రామకమిటీ అధ్యక్షులు దుర్గం బిక్షపతి,యువజన అధ్యక్షులు చల్లూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ప్రతిష్టాపన ఉత్సవాలకు హాజరైన డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు



**నిర్మల్ బ్యూరో, మార్చ్28,జనంసాక్షి,**, కా ంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కే శ్రీహరి రావు నిర్మల్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలకు హాజరయ్యారు .నిర్మల్ మండ లం అక్కాపూర్ గ్రామ సమీపంలో కొత్తగా నిర్మించిన ఆలయంలో గత ఐదు రోజు లుగా ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీహరి రావు మాట్లాడుతూ భక్తుల ఇలవేల్పు రేణుక ఎల్లమ్మ అనుగ్రహం అందరికీ అందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దైవజ్ఞ గురుమంచి చంద్రశేఖర శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీహరి రావు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ గీత పారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సిరికొండ



**చిట్యాల మార్చి 29 (జనంసాక్షి)** మండలంలోని నవాబుపేట గ్రామ ంలో ఇటీవల తీగల రాజు సతీమణి అనిత మృతి చెందగా గురువారం తెలంగాణ తొలి శాసనసభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి పరామర్శించి తమ సంతా పాన్ని తెలిపారు.కాగా తల్లి మృతి చెందినప్పటికీ పదవ తరగతి పరీక్షలు రాస్తున్నటువంటి ఆమె కు మారుడు వరుణ్, కూతురు సహస్రను హక్కున చేర్చుకొని ఓదార్చారు. అమ్మలేదని బెంగ పడవద్దని అమ్మ ఆశయాలు కొనసాగించేందుకు మంచిగా చదివి ప్రయోజకులు కావాలని ఆ యన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చింతల రమేష్ ముదిరాజ్, కర్రె అశోక్ రెడ్డి,పుల్లూరి సతీష్, నాయకులు కానుగుల కొమురయ్య, పువ్వాటి హరికృష్ణ కిరణ్ ఉప్పుల కిరణ్ చిదిరాల స్కైలాబ్, ఎల్ఐసి కుమార్ మోత్కూరి సంతోష్, ఆకాష్, కుమార్, వేణువంక శ్రీదేవి, కోడెల రాజమల్లు, నంది తదితరులు పాల్గొన్నారు.

## జెఎస్ఆర్ చలి వెంద్రం ప్రారంబించిన బీజేపీ నాయకులు




**భీమదేవరపల్లిబీమార్చి28(జనం సాక్షి)** భీమదేవ రప ల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో వ ృక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి( జెఎస్ ఆర్ ) ఏర్పాటు చేసిన చలి వెంద్ర కేంద్రాన్ని బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి పృథ్వి రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో గురు వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాట సారులు ,ప్రయా ణికు ల దాహర్తిని తీర్చేందుకు వేసవి కాల ంలో గత మూడు సంవత్సరాలుగా జెఎస్ఆర్ చలి వేంద్రాలలో ఫ్రిజ్ లు హుస్నాబాద్ నియోజకవర్గం వివిధ మండలాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని, మండుటెండల్లో బాడసర్ల దహ తీర్చుకున్న జిఎస్ఆర్ చలివేంద్రలు ప్రజలకు ఎంతో దహర్తి అందిస్తున్నారని అన్నారు. వీటిలో చల్లటి నీటిని అందిస్తున్నారని ప్రజలందరూ బాటసారలు ప్రయాణికులు వీటిని ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్,సీనియర్ నాయకులు దొంగల కొముర య్య,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గండు సారయ్య,ఓబీసీ మోర్చా ఉపధ్యక్షులు ఊసకోయిల కిషన్,శివసాగర్,దొంగల వేణు,పోడేటి బిక్షపతి,అయిత సాయి,బైరీ సదానందం,అలుగు భాస్కర్,త్రిగ్నేష్,రాహుల్,అక్షయ్,శివమని, తదితరులు పాల్గొన్నారు.